అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..





తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం


WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -26 మంగళవారం 25 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# విస్తరణ కొలిక్కి ?

## రాష్ట్ర మంత్రివర్గంలోకి నలుగురికి అవకాశం

రేసులో సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్, వివేక్, వాకిటి శ్రీహరి

పలువురి శాఖల్లోనూ భారీగా మార్పులు!

ఏఐసీసీ పెద్దలతో రేవంత్, భట్టి, మహేశ్, ఉత్తమ్ భేటీ

ఖర్గే, రాహుల్, వేణుగోపాల్‌తో 2 గంటల పాటు చర్చలు

క్యాబినెట్‌పై ఇదే చివరి భేటీ అంటున్న మహేశ్ కుమార్





**న్యూఢిల్లీ, మార్చి24(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఎట్టకేలకు కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ కూర్పు పూర్తయే అవకాశముందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. సాయంత్రం 6.30 గంటలకు మహేశ్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లగా, 7 గంటల సమయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఒకేసారి అక్కడికి చేరుకున్నారు. ఉత్తమ్ ఆలస్యంగా వెళ్లి, అందరి కంటే ముందే బయటికి వచ్చేశారు. రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల తర్వాత జరిగేది మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గంలో నలుగురికి అవకాశం కల్పించడంతో పాటు పలువురు మంత్రుల శాఖల్లో మార్పులు జరిగే చాన్స్ ఉన్నట్టు అభిప్రాయపడుతున్నాయి. మిగతా 2లో...

# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

## సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం



న్యూఢిల్లీ, **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. మిగతాది 2లో...

# ఎంఎంటిఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం

రైలు బోగీలో ఒంటరిగా ఉన్నయువతిపై

అఘాయిత్యంచేయబోయిన దుండగుడు

తప్పించుకునేందుకురైల్లోంచి దూకిన

యువతి,తీవ్రగాయాలు

దుండగుడిగుర్తింపు త్వరలో పట్టుకుంటామని

పోలీసులప్రకటన



హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఎంఎంఎటిఎస్ రైలులో ప్రయాణిస్తున్న యువతిపై ఓ ఆగంతకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. అనంతరపురం జిల్లాకు చెందిన యువతి మేడ్చల్ సమీపంలో వసతి గృహంలో ఉంటూ అక్కడే ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 22వ తేదీన సెల్‌ఫోన్‌ను రిపేరు చేయించుకోవడానికి సికింద్రాబాద్‌కు వచ్చింది. తన పని పూర్తి చేసుకున్న అనంతరం శనివారం రాత్రి 7.20 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంఎంటిఎస్ రైలులో మేడ్చల్‌కు తిరుగు ప్రయాణమైంది. మిగతా 2లో...

# ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

## జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్



న్యూఢిల్లీ, **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్‌ఎస్‌ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్‌ఎస్‌ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. మిగతా 2లో...

# హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్

మే 1తో ముగియనున్న ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం

ఈ నేపథ్యంలో తాజాగా షెడ్యూల్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం

మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ఏప్రిల్ 4 నామినేషన్లు దాఖలుకు ఆఖరి గడువు

ఏప్రిల్ 23న పోలింగ్.. 25న ఎన్నికల ఫలితాలు




హైదరాబాద **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం మార్చి 28న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఏప్రిల్ 4 నామినేషన్లు దాఖలుకు ఆఖరి గడువు. 7న దాఖలైన నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహారణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి.

# భూభారతి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు

త్వరలో భూముల ధరలు పెంచబోతున్నాం

అసైన్డ్ భూముల అమ్మకానికిఅవకాశం లేదు

6వేల మందికి సర్వేయర్లుగా ఛాన్స్

సాదాబైనామాల కొత్త దరఖాస్తులు స్వీకరించం

ఆన్‌లైన్‌లో నమోదు అయినవాటికి పరిష్కారం

ఎల్ఆర్ఎస్‌కు మంచి స్పందన వస్తోంది

ఇప్పటికైతేగడువు పొడిగించే అవకాశం లేదు

ఎంఎల్ఏ అనిరుధ్‌తో నాకు విభేదాలు లేవు

మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



2లో.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

## సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

## సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



2లో.

# మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం



హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా%ా%? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు.



2లో.

# ఎంఎంటిఎస్‌లో యువతిపై అత్యాచారయత్నం

(మొదటి పేజి తరువాయి)
మహిళ బోగిలో ఎక్కిన ఆ యువతితోపాటు మరో ఇద్దరు యువతులు ఉన్నారు. వారు మార్గమధ్యలో అల్వాల్ రైల్వే స్టేషన్‌లో దిగిపోయారు. దీంతో మహిళా బోగిలో యువతి ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఆగంతకుడు ఆమెపై బలత్కారం చేయడానికి యత్నించారు. అతని నుంచి తప్పించుకునే క్రమంలో యువతి నడుస్తున్న రైలులోంచి బయటకు దూకేసింది. దీంతో ఆ యువతికి తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆమె కాలు విరిగి ముఖం, తలపైన గాయాలై అచేతనంగా పడిపోయింది. స్థానికులు 108 ద్వారా పోలీసులకు సమాచారం అందించడంతో చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి నిందితుడి కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.
సిసి ఫుటేజి ఆధారంగా ఇప్పటికే నిందితున్ని గుర్తించిన పోలీసులు అతన్ని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు రైల్వే ఎస్‌పి చందనదీప్తి తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా త్వరలోనే నిందుతున్ని అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. ఎస్‌పి చందన దీప్తి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగిందని తర్వాత రోజున బాధితురాలు ఫిర్యాదు చేసిందని ఈ క్రమంలో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మేడ్చల్ జిల్లా గుండ్ల పోచమ్మ రైల్వే స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. రాత్రి 7.20 గంటల సమయంలో సికింద్రాబాద్ ఎంఎంటిఎస్ రైలులో మహిళబోగిలో ప్రయాణిస్తుండగా 8.30 గంటల సమయంలో మేడ్చల్‌కు దగ్గరలో బోగిలో ఒంటరిగా ఉన్న ఆమెపై ఓ ఆగంతకుడు ఆమె చేయి పట్టుకొని అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా తన రూంకు రావాలని బలవంతం చేశాడు. అతన్ని తప్పించుకునే క్రమంలో గుండ్లపోచమ్మ రైల్వేస్టేషన్ సమీపంలో నడుస్తున్న రైలు నుంచి ఫోన్‌లో మాట్లాడుతూ కిందకు దూకేసిందన్నారు. 108 ద్వారా సమాచారం మేరకు యువతిని గాంధీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని, గాయాల పాలైన యువతి ఆరోగ్యం నిలకలడగా ఉందని ఆమె తెలిపారు. నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామన్నారు. కాగా మెరుగైన వైద్యం కోసం బాధితురాలిని సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు.

**మహిళలకు భద్రత కరువు : బిఆర్ఎస్**

కాగా ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచార యత్నాన్ని పలువురు ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. సోమవారం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు పలువురు నేతలు పరామర్శించారు. బాధితురాలికి మద్దతుగా బిఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున గాంధీ ఆసుపత్రికి తరలివచ్చారు. జిఆర్‌పి ఎస్‌పి చందనదీప్తి యువతిని పరామర్శించారు. మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. బాధితురాలికి అండగా ఉంటామన్నారు. లైంగిక దాడికి యత్నించిన దుండగున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని , ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవిత ఫోన్‌లో చందనదీప్తితో మాట్లాడి యువతి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. యువతిపై జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు.

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

(మొదటి పేజి తరువాయి)
దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్బంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

(మొదటి పేజి తరువాయి)దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిండచం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

### సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు

### సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు-ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# భూభారతి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు

## మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చిట్‌చాట్

హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):**
త్వరలో రాష్ట్రంలో భూముల ధరలు పెంచబోతున్నామని, భూ భారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నా రు. ఈ మేరకు ఆయన అసెంబ్లీ లాబీలో సోమవా రం మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భం గా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ భూ సర్వే కో సం ప్రతి మండలానికి సర్వేయర్, డిప్యూటీ సర్వేయర్‌లను నియమిస్తామని చెప్పారు. భూమి సర్వే కావాలంటే అమ్మకం, కొనుగోలు దారుల విజ్ఞప్తి మేరకే జరుగుతుందని, అది చట్టంలో ఉందని ప్ర భుత్వం ప్రత్యేకంగా భూ సర్వే ఏమీ చేయమని, పొజిషన్‌లో ఉన్న భూమికి, రికార్డులకు చాలా తే డా ఉందని ఆయన పేర్కొన్నారు. 10,956 విఆర్ ఓ పోస్టులను మంజూరు చేశామని, ఉన్న విఆర్‌ఓ, విఆర్‌ఏలకు ఇంటర్ విద్యార్హతగా పెట్టామని ఆయ న తెలిపారు. అలాగే లైసెన్స్ సర్వేయర్లకు అవకా శం ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లకు అవకాశం ఇస్తామని,వీరికి శిక్షణ ఇస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఎల్ఆర్ఎస్ పథకం మార్చి 31వ తేదీ వరకు గడువు ఉం దని, ఆ లోగా డబ్బులు చెలించిన వారికి 25 శా తం డిస్కౌంట్ ఇస్తున్నామని మంత్రి పొంగులేటి వె ల్లడించారు. పేమెంట్ చెల్లించగానే పురపాలక శా ఖ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు సంబంధించి ధ్రు వీకరణ పత్రం ఇస్తున్నామన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్పందన ఉందని అయితే గడువు పొడిగించే ఆలోచన ఇప్పటికైతే లేదని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎల్ఆర్ఎస్ ఇప్పుడు కట్టకపోతే ఇల్లు కట్టుకోవడానికి అనుమతి కావాలనుకున్నప్పుడు 100శాతం ఎల్ఆర్ఎస్ ఫీజును కట్టాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అక్రమ లే ఔ ట్లు రిజిస్ట్రేషన్ చేసి సబ్ రిజిస్ట్రార్లు సస్పెండ్ అవుతున్నారని, ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఎల్ఆర్ఎస్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరని, భూమికి మ్యాప్ లేని వాళ్లకు కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని ఆయన పేర్కొన్నారు.

**15 నుంచి 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నాం**

భూ భారతి పూర్తి దాదాపు పూర్తయ్యిందని, త్వరలోనే దానిని అందుబాటులో తెస్తామని ఆయన తెలిపారు. ధరణి సమస్యలు దాదాపు పరిష్కారం అయ్యాయని ఆయన అన్నారు. భూ భారతిలో భాగాంగా రిజిస్ట్రేషన్‌లకు స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని, ఆధార్‌తో లింక్ చేస్తామని, 15 నుంచి 20 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ కోసం దాదాపు 40 నిమిషాలు పడుతోందని, రాష్ట్రంలో దాదాపు 15 చోట్ల పైలెట్ ప్రాజెక్టులు చేపట్టామని, అక్కడ అమల్లో వచ్చే ఇబ్బందులను అధిగమించి రాష్ట్ర వ్యాప్తంగా దానిని అమలు చేస్తామని ఆయన తెలిపారు.
తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మధ్య ఎలాంటి సమస్య లేదని, తనకు ఏ ఎమ్మెల్యేతో ఇబ్బంది లేదని, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెబుతున్న అభిమన్యు రెడ్డి అనే వ్యక్తి ఎవరో తనకు తెలియదని మంత్రి స్పష్టం చేశారు. సమస్య ఉంటే దానికి పరిష్కారం చూపుతామని, వ్యక్తులను చూడమని, పరిష్కారం చేయగలిగినవే చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.
రిజెక్ట్ చేసిన దరఖాస్తులు అథారిటీలో అప్పీల్
అలాగే సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తులు స్వీకరించబోమని ఆయన స్పష్టం చేశారు. 13 లక్షల పాత దరఖాస్తులను గత ప్రభుత్వం రిజెక్ట్ చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. రిజెక్ట్ చేసిన దరఖాస్తులను అప్పీలేట్ అథారిటీలో అప్పీల్ చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో ఆన్‌లైన్‌లో నమోదైన 12 లక్షల సాదాబైనామాలు మాత్రమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అసైన్డ్ భూములు అమ్ముకోడానికి అవకాశం లేదని ఆయన తెలిపారు.

**అర్బన్ ఏరియాలో లక్షా 13 వేల ఇళ్ల మంజూరు**

ఇందిరమ్మ ఇళ్ల పేర్ల మార్పు ఏమీ ఉండదని, తాము రూ.5 లక్షలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూరల్ లో ఒక ఇంటికి రూ.72వేలు ఇస్తుందని, అర్బన్ లో అయితే రూ.1.5లక్షల ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం ప్రధాని ఆవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో లక్షా 13 వేల ఇళ్లను మంజూరు చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం 1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని, మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా క్లారిటీ ఇవ్వలేదని ఆయన తెలిపారు.

# విస్తరణ కొలిక్కి ?

(మొదటి పేజి తరువాయి)
ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన కొంతమంది కీలక నేతలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే అంశంపై సమావేశంలో కీలకంగా చర్చించినట్టు తెలిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామిలకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరిగినట్టు సమాచారం. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకాటి శ్రీహరి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్‌రెడ్డిల పేర్లు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. సుదర్శన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుబట్టినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. సుదీర్ఘంగా చర్చించిన తర్వాత నెలకొన్న పరిస్థితిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, వాకాటి శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి పేర్లు ముందు వరసలో ఉన్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర మంత్రివర్గంలో మొత్తం ఆరుగురికి చోటు కల్పించే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతానికి నలుగురికే చోటు కల్పించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో రెండు మంత్రి పదవుల భర్తీపై ఎలాంటి చర్చా జరగలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.మంత్రివర్గంలో ఎస్టీకి అవకాశం కల్పించాలనే డిమాండ్ కీలకంగా వినిపిస్తోంది. దీనిపైనా చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో ఎస్టీ లంబాడా సామాజిక వర్గానికి అవకాశం కల్పించలేని పక్షంలో డిప్యూటీ స్పీకర్‌గా అవకాశం ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ, కార్పొరేషన్ పదవులపైనా చర్చ జరిగినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానానిదే తుది నిర్ణయమని పీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్ గౌడ్ స్పష్టం చేశారు. విస్తరణ, పీసీసీ పదవులు, సంక్షేమ పథకాలపై అధిష్ఠానం పెద్దలతో చర్చించామన్నారు. అన్ని విషయాలను వారికి వివరించామని అన్నారు. ఏఐసీసీ బయట ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాదిన్నర పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రంలో ఆ రెండూ అమలు అవుతున్న తీరును ఆరా తీశారని చెప్పారు. సమీకృత గురుకులాల గురించి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. కార్పొరేషన్ చైర్మన్లు, బోర్డుల నియామకంపై కూడా చర్చ జరిగిందని వెల్లడించారు. త్వరలోనే అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గాలపై అధిష్ఠానంతో ఇదే చివరి సమావేశమని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

### బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు



హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.------



# మహేశ్వరరెడ్డి వర్సెస్ పొన్నం

హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):**
మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా%ఔ%? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, గాంధీని వ్యతిరేకించే మీరు గాంధీ స్మృతివనంకి నిధులు ఇస్తారా లేదా%ఔ%? తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు.హైదరాబాద్‌కి సంబంధించినఅంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమని తెలిపారు. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు, వారికి పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నామని వెల్లడించారు. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు? అని ప్రశ్నించారు. ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా ..? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదని సూటిగా ప్రశ్నించారు.సిఎం ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బాపు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బాపు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన అని అన్నారు. అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలుపుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు. ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వంను బదనం చేయడం తగదని బిజెఎల్పీ మహేశ్వరరెడ్డిపై మంత్రి పొన్నం మండిపడ్డారు.

## కొలను పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం

### -ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



రాయపర్తి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):మండలంలోని కొలనుపల్లి గ్రామానికి సరైన బస్సు సౌకర్యం లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులతో మాట్లాడి సోమవారం బస్సు సౌకర్యాన్ని కల్పించారు.సరైన బస్సు సౌకర్యం లేక ఇన్ని రోజులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా గోడు తెలుసుకున్న ఎమ్మెల్యే మా గ్రామాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించడం సంతోషంగా ఉందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.నూతనంగా గ్రామానికి వచ్చిన బస్సుకు కొలను పల్లి గ్రామంలోని గ్రామస్తులు వ మామిడి తోరణాలు కట్టి కొబ్బరికాయలు కొట్టి బస్సును స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు కృష్ణమాచార్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూములు అందించిన చెన్నూరు గ్రామ రైతులు

### -కృతజ్ఞతలు తెలియజేసిన డాక్టర్ మట్టా దయానంద్.



కల్లూరు/మార్చి24(జర్నలిస్ట్ వార్త): ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో అందించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో నిర్మించడానికి సుమారు 25 ఎకరాలు భూమిని చెన్నూరు గ్రామ రైతులు సమాకూర్చినారు.ఈ సందర్బంగా సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతులని ప్రత్యేకంగా కలుసుకొని పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క్, తుమ్మల, పొంగులేటి తో మాట్లాడి అతి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పులి సాంబశివుడు, ప్రభుత్వ అధికారులు, కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు , చెన్నూరు గ్రామ రైతు సోదరులు,సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మరియు కల్లూరు మండలం పట్టణం కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



**నర్సంపేట/మార్చి24(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో తెలుగు,గణిత,,అర్థశాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ సహకారంతో సోమవారం విద్యార్థులను క్షేత్ర పర్యటన ను తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్బంగా పాకాల బయో డైవర్సిటీ పార్క్ ను, 1213 యాడ్ లో కాకతీయులచేత నిర్మించబడిన ఒక్క మానవ నిర్మిత సరస్సు పాకాల చెరువును, కాకతీయ శిలా శాసనంలను .శీతాకోక చిలుకల వనం, ఒక ప్రతేకమైన నాగలి, వివిధ వన్య ప్రాణుల తో పాటు మొసలి సంరక్షణ కేంద్రం ల గురించి ప్రత్యేకంగా తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. రజిత,డా. డి. సంధ్య,ఆర్. రుద్రాణి,ఆనందరావు, నిజాం,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఈవీఎంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి/మార్చి24(జర్నలిస్ట్ వార్త): ఈవీఎంలను పరిశీలన వాటి భద్రతపరచిన రూములను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. సోమవారం ఈవీఎం గోదాంను పరిశీలించారు. ఈవీఎంల భద్రతపై నిరంతర పటిష్ట పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఈవీఎంలను పరిశీలించారు. భద్రతా చర్యలను పరిశీలించి,సిసి కెమెరాలను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడిగా గోనెల రవీందర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం.

- గజమాలతో సత్కరించి,పెద్దమ్మ తల్లిచిత్ర పటం బహుకరించిన మెపా

తెలంగాణముదిరాజ్ లు వ్యాపార రంగంలో ప్రవేశించాలి. - మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

నర్సంపేట/మార్చి24(జర్నలిస్ట్ వార్త): నర్సంపేట పట్టణానికి చెందిన గోనెల రవీందర్ ముదిరాజ్ ఇటీవల కాలంలో జరిగిన రైస్ మిల్లర్ ఎన్నికల్లో వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ సోమవారం ప్రమాణ ప్రమాణస్వీకారం వరంగల్ హంటర్ రోడ్ లోని రైస్ మిల్లర్ అసోసియేషన్ భవనంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మెపా మేపా ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ నేతృత్వంలో - నర్సంపేట డివిజన్ మెపా అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన గోనెల రవీందర్ ముదిరాజును గజమాలతో ఘనంగా సత్కరించి,కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని బహుకరించారు.అనంతరం మెపా వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డలు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారని,అలాంటి వారికి మెపా ఎల్లవేళలా అండదండగా ఉంటుందని, ఉన్నత పదవిని స్వీకరించిన గోనెల రవీందర్ ను యావత్ ముదిరాజ్ వ్యాపారవేత్తలు ఆదర్శంగా తీసుకోవాలని,



రవీందర్ ముదిరాజ్ గతంలో ప్రజారాజ్యం పార్టీ నుండి నర్సంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారని గుర్తు చేస్తూ సేవా భావం గల రవీందర్ భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు రావాలని మెపా కోరుకుంటుందని అన్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ లు సంయుక్తంగా మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ లో ముదిరాజుల ఐక్యత కోసం రవీందర్ ముదిరాజ్ కృషి అభినందనీయం అని,రవీందర్ ముదిరాజ్ లాంటి వాళ్ళు ఇంకా ఎందరో ఎదిగి జాతి ఐక్యత అభివృద్ధి కోసం సేవ చేయాలని అన్నారు. అనంతరం గోనెల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ నన్ను సన్మానించి సత్కరించిన మెపా రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల, గ్రామ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ మెపా అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్,వరంగల్ జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్ ముదిరాజ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు,కూతురు రాజు, బరిగెల భాస్కర్ ముదిరాజ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్,దండు చిరంజీవి, మారపాక రమేష్ ముదిరాజ్, సింగారారపు రామ కృష్ణ,బోనాల రమేష్,ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరి కిషన్, గౌరవాధ్యక్షులు బండి రాజు, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్, కన్వీనర్ పులి రాజేష్ ,వినోద్, నిమ్మన బోయిన అశోక్,ధోని చేరాలు, నగేష్,చెట్టబోయిన శ్రీను ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైక్రో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటువ్యాధి కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి



ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయకు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుంది కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయ పై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని, మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్ళు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్సిలో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రైలు నుంచి దూకిన యువతి... హైదరాబాద్‌లో భద్రతపై కేటీఆర్ ఆందోళన

**యువకుడు అత్యాచారయత్నం చేయడంతో ఎంఎంటీఎస్ నుండి దూకిన యువతి**

**గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతి**

**నగరంలో నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకడటం లేదన్న కేటీఆర్**

హైదరాబాద్/మార్చి24(జర్నలిస్ట్ వార్త): నగరంలో పట్టపగలు నేరస్థులు దారుణాలకు పాల్పడేందుకు వెనుకాడటం లేదని, ఇందుకు ఎంఎంటీఎస్ రైలు నుంచి ఒక యువతి దూకిన ఘటనే నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అత్యాచారయత్నం నుంచి తప్పించుకోవడానికి ఓ యువతి కదులుతున్న రైలు నుంచి దూకవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి



ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళనకరమని కేటీఆర్ అన్నారు.

ఈ ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరిగేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను డిమాండ్ చేస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీసులు, తెలంగాణ మహిళా-శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ బాధితురాలికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

ఈ అంశం రైల్వేల పరిధిలో ఉన్నప్పటికీ, ఈ సంఘటన రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు అని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నట్లు ఈ ఘటన ద్వారా వెల్లడవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. నేరస్థులు పట్టపగలు దారుణమైన నేరాలు చేయడానికి ఎందుకు భయపడటం లేదని ఆయన ప్రశ్నించారు.అనంతపురం జిల్లాకు చెందిన యువతి సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు ఎంఎంటీఎస్ రైలులో వెళుతోంది. ఆమె మహిళల కోచ్ ఎక్కింది. ఆమె ఒంటరిగా ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. ఘటన జరిగినప్పుడు బోగీలో ఆమె ఒక్కతే ఉండటం గమనించి యువకుడు అత్యాచారయత్నం చేశాడు. దీంతో ఆమె కొంపల్లి సమీపంలోని రైలు బ్రిడ్జి వద్ద కిందకు దూకింది. గాయపడిన ఆమెను పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్,/మార్చి24(జర్నలిస్ట్ వార్త)::ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులును ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.



# వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):** ఈ నెల 29వ తేదీన జిల్లాలో నిర్వహించే వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో వాటర్ షెడ్ యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఈ నెల 22 న అదిలాబాదు లో మొదలైన యాత్ర 29వ తేదీన మన జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమల, మల్హర్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు.నీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా "వాటర్ షెడ్ యాత్ర" చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీటి నిల్వలను మెరుగుపరచడం, భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ వాటర్ షెడ్ యాత్రలో లైన్ డిపార్ట్ మెంటు అధికారులతో పాటువ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయితీ రాజ్, ఉద్యానవనశాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజలలో నీటి వినియోగం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రచారరథం కేటాయించిన గ్రామాలలో తిరగడం జరుగుతుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర నిర్వహించే గ్రామాలలో నీటి వినియోగం పై ఫోటో ఎగ్జిబిషన్,మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కొండంత అండ

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):నిరుపేదలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కొండంత అండగా నిలిచారు.మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనికి చెందిన బొమ్మెర సతీష్ కు రక్షితతో 10 సంవత్సరాల కిందట వివాహమైంది. వారికి తొమ్మిదేళ్ల కుమార్తె సాయిప్రియ ఉంది. విధివశాత్తూ పాప జన్మించిన 9 రోజులకే అనారోగ్యంతో తల్లి రక్షిత చనిపోయారు. గౌడ కులానికి చెందిన సతీష్ కులవృత్తి అయిన తాటిచెట్లు ఎక్కుతూ కళ్ళు గీసి అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కి తిరిగి ఇంటికి వెళ్తుండగా మండల కేంద్రం శివారులోని హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద వరంగల్- ఖమ్మం జాతీయ రహదా రిపై గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సతీష్ అక్కడికక్కడే మృతిచెందారు.దాంతో సాయి ప్రియ తల్లి తండ్రులు లేక అనాధ మిగిలింది. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి సోమవారం సతీష్ సతీష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని బాలికను, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.బాలిక ఉన్నత చదువులకు సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమారుడు,మాజీ సర్పంచ్లు రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య,గజవెల్లి ప్రసాద్,ఎంపిటిసి రా%శీ%చందర్, ఫౌండేషన్ ప్రతినిధులు రంగారెడ్డి , సంతోష్ గౌడ్ ,మధుకర్ రెడ్డి సుధాకర్ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు సురేందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకి ముందుకొస్తున్న విరాళాలు




గణపురం/మార్చి24(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏప్రిల్ ఆరో తారీకు నిర్వహించనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు సోమవారం మండల కేంద్రంలోని బత్తిని శివశంకర్ గౌడ్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘ అధ్యక్షులు 25 కేజీల బియ్యాన్ని అదేవిధంగా లక్ష్మి క్లాత్ స్టోర్ నిర్వాహకులు 25 కేజీల బియ్యాన్ని శ్రీ లక్ష్మీ గణపతి రైస్ మిల్ నిర్వాహకులు 100 కేజీల బియ్యాన్ని అదేవిధంగా ములుగు జిల్లా లో ఏ ఎస్ ఐ పనిచేస్తున్న మంద రమేష్ సువర్ణ దంపతులు 2116 రూపాయలను అదేవిధంగా దేవాలయంలో ఉన్నటువంటి స్వామివారి రథా పునరుద్ధరణ కొరకు హనుమకొండలో నివాసముంటున్న మార్త శ్రీదేవి సంతోష్ దంపతులు 20.000 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లారీ, ఆటో డీ డ్రైవర్ కు గాయాలు



**రాయపర్తి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):**వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై శ్ హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద శనివారం విజయవాడ నుండి చతిస్ గడ్ కు మక్కల లోడుతో వెళ్తున్న లారీ,వర్ధన్నపేట నుండి రాయపర్తికి వస్తున్న ఆటో ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,స్థానికుల సహాయంతో క్షతగాత్రున్ని హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆకలి తీర్చడం అమితానందాన్ని ఇస్తుంది..

## మలైకా ఫౌండేషన్




**సత్తుపల్లి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):**ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. రహమాన్ బి అన్నారు. సోమవారం మూడు సంవత్సరాలుగా సత్తుపల్లి పరిసర ప్రాంతాలలో సేవ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తూ అందరకి ఆదర్శం గా నిలుస్తుననమని తెలిపారు. ఈ సందర్భంగా కరోనా తర్వాత ఎంతోమంది రోడ్డున పడ్డారని, అప్పట్నుంచి నిరుపేదలు,యాచకులకు బోజనంపంపిణి, గిరిజన ప్రాంతాలలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు వితరణ, రంజాన్ తొపా, సబ్సిడీ పై కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నాం అన్నారు.

# చాక చక్యం గా కాలుతున్న చెట్టుని తొలిగించిన స్థానికులు



**కల్లూర/మార్చి24(జర్నలిస్ట్ వార్త):**పేరువంచ గ్రామ పంచాయతీలో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గిన్నె చెట్టుకు సుమారుగా మధ్యాహ్నం సమయంలో నిప్పు అంటుకొని మంటలు రాగ సత్తుపల్లి ఫైర్ స్టేషన్ కి స్థానికులు సమాచారం ఇవ్వగా వారు వెంటనే స్పందించి సత్తుపల్లి నుండి పేరువంచ గ్రామానికి చేరుకొని గంటపాటు ఫైర్ ఇంజన్ నీళ్లు చెట్టుకు పట్టి అర్పగా పైకి ఎగిసినా మంటలు ఆరిపోగా ఫైర్ ఇంజన్ వెళ్ళింది. సాయింత్రం సుమారుగా 7గంటల సమయం లో మరలా అదే నేరేడు చెట్టు నుండి మంట వేగం తో ఊపందుకొని చెట్టు కాలుకుంటూ మంటలు మండు తుంటే స్పందించిన స్థానికులు రోడ్డుపైకి కానీ కరెంటు తీగలు మీద గాని పడే పరిస్థితి ఏర్పడుతుంది దాని వలన వాహనాలకి అంతరాయం కలగకుండా ఆస్తి నష్టం జరగకుండా సమయస్ఫూర్తితో స్పందించి సంబందించిన అధికారులకు సమాచారం ఇచ్చి,ఎలక్ట్రిక్ సిటీ వారి సహాయం తో పవర్ ఆఫ్ చేపించి నేరేడు చెట్టుని కోసి జేసీబీ సహాయం తో చెట్టును తొలగించారు. పెను ప్రమాదం ప్రమాదం జరగకుండా చెట్టును తొలగించిన స్థానికులు కి చుట్టుపక్కల వారు కృతజ్ఞతలు తెలిపినారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని,సోదర భావాన్ని ఇఫ్తార్ విందు దోహద పడుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మస్జిదే నూర్ మసీద్ లో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొందుతుందని అన్నారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, పూస మధు, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ గౌడ్, మధుకర్ రెడ్డి, అమ్మిరెడ్డి, గారె నర్సయ్య, ఐత రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుపై నుంచి జారిపడి వ్యక్తి మృతి

## - మృతిని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు
## - దర్యాప్తు చేస్తున్నామని చెప్పిన పోలీసులు

వర్ధన్నపేట/మార్చి24(జర్నలిస్ట్ వార్త): మండలం ఇల్లంద గ్రామంలో ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి సోమవారం నేతవత్ నిమ్మ (35) సం:రాలు అనే యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేతవత్ నిమ్మ, నేతావత్ విజయ, నేతావత్ కల్పన, నేతవత్ స్వర్ణ, నేతావత్ బుజ్జి ఇల్లంద గ్రామంలోని ఎండి. కతీజ బేగం జామాల్ ఇంటి వద్దకు వెళ్లి కలిశారు. వారి ఇంటి ముందు ఉన్న చింత చెట్టు చింతకాయ తెంపుతామని అడిగారు. చెట్టు యాజమానికి సగభాగం, తెంపిన వారికి సగ భాగంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో నిమ్మ అనే యువకుడు చెట్టు ఎక్కి చింతకాయ తెంపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టుపై నుంచి కిందపడ్డాడు. జరిగిన ప్రమాదంలో మృతుడు నిమ్మ తలకు బలమైన గాయం కావడంతో ఆయన సంఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు మృతుని భార్య నేతావత్ శారదా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ం

# కాకర్లపల్లి గ్రామంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమం



**సత్తుపల్లి/మార్చి24(జర్నలిస్టు వార్త):** ఒకే దేశం-ఒకే ఎన్నిక' పై సత్తుపల్లి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామం పమ్మి నరసింహారావు ఇంటి వద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్ పాల్గొని ఈ విధంగా మాట్లాడారు.దేశంలో ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో అభివృద్ధికి ఆటంకం కలుగుతోంది. నిరంతర ఎన్నికల వల్ల దేశంపై ఆర్థికంగా భారం పడుతోంది అని'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అనేది కేవలం పరిపాలనా సంస్కరణ మాత్రమే కాదు, భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మరింత ప్రభావవంతంగా, సజావుగా మార్చే దిశగా కీలక ముందడుగు కూడా అనిఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం పరిశీలనలో ఉన్న ఒక ప్రతిపాదన, ఇది దేశంలోని అన్ని ఎన్నికలను ఒకే రోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించాలని, ఎన్నికల ఖర్చును తగ్గించి ఇది ప్రజా ధన వృధాను తగ్గిస్తుందని మరియు అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చూస్తుందని.ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఒకే దేశం ఓకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకులు గా గెలిచి,గెలిచిన తర్వాత 5 సంవత్సరాలు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ద్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా ఇబ్బందులు రాకుండా దేశం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు వెల్లుతుంది,ఆర్థిక మరియు పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి కావున మనమందరం ఒకే దేశం ఒకే ఎన్నికలను స్వాగతించి మండల స్థాయి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం పార్టీ లకు అతీతంగా యువకులు,మేధావుల బాగ స్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని ఇది ఒక మంచి కార్యక్రమం కావున ప్రజలందరికి వివరిస్తూ మనమందరం బాధ్యత అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కొత్తగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించబడ్డ జొన్నల గడ్డ నరేష్, మండల ప్రధాన కార్యదర్శి సాలి శివకృష్ణ, నరసింహమూర్తి, షేక్ సుభాని, తెనాలి అశోక్, కోమటి జమలయ్య,పాల్గొన్నారు.

# ప్రజావాణిలో చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):ప్రజావాణిలో ప్రజలు చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్లినిక్ రూమ్ లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.....

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం/మార్చి24(జర్నలిస్ట్ వార్త): హెల్త్ క్లినిక్ రూమ్ లో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్అన్నారు.కలెక్టరేట్ లోని హెల్త్ క్లినిక్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన క్లినిక్ రూమ్ ను సోమవారం తనిఖీ చేశారు.ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఉద్యోగులు, కలెక్టరేట్ కు వచ్చే పౌరుల కోసం ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ రూమ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ హెల్త్ క్లినిక్ రూమ్ ను కాంతివంతంగా, అనువుగా ఉండే విధంగా చూడాలని అన్నారు. క్లినిక్ రూమ్ నందు ఒక మహిళా డాక్టర్ విధులు నిర్వహించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. క్లినిక్ రూమ్ లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్లినిక్ రూమ్ లో అవసరమైన సెల్ఫ్ లు, కుర్చీలు, ఇతర సామాగ్రి కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ లాజిస్టిక్స్ ఆధ్వర్యంలో రాముల వారి తలంబ్రాల బుకింగ్ ప్రారంభం



పర్వతగిరి/మార్చి24(జర్నలిస్ట్ వార్త): ఆర్టీసీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా ఏప్రిల్ 6న భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను కేవలం 151 రూపాయలకే ఇంటింటికీ చేరవేసే ప్రక్రియను ఆర్టీసీ లాజిస్టిక్స్ ప్రారంభించింది. ఈ క్రమంలో సోమవారం నుండి పర్వతగిరి బస్టాండ్ లో ముత్యాల తలంబ్రాల బుకింగ్ ప్రారంభమైనట్టు ఆర్టీసీ లాజిస్టిక్స్ నిర్వాహకులు అశోక్ తెలిపారు. భక్తులు 9441683231 నెంబర్ సంప్రదించి స్వామివారి ముత్యాల తలంబ్రాలు పొందాలని ఆయన సూచించారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు



**పర్వతగిరి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):**పర్వతగిరి మండలం కేంద్రంలో కరీం చికెన్ సెంటర్ ప్రొప్రైటర్ షేక్ అజీమ్ పర్వతగిరి, కల్లెడ గ్రామాలకు చెందిన మైనారిటీ సోదరులకు సోమవారం ఘనంగా ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇఫ్తార్ విందుతో సమానత్వం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ప్రతి ఏటా ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తానని దానిలో భాగంగానే సోమవారం విందు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఇఫ్తార్ విందులో జమాత్ కు సంబంధించిన కుల పెద్దలు పాల్గొన్నారు.

# నేడు పర్వతగిరి అంగడి, షాపింగ్ కాంప్లెక్స్ వేలం

పర్వతగిరి/మార్చి 24(జర్నలిస్ట్ వార్త) పర్వతగిరి అంగడితో పాటు ప్రధాన కూడలిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లకు మంగళవారం వేలంపాట నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి రఘు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు ముందస్తుగా ప్రభుత్వం సూచించిన నగదును డిపాజిట్ చేయాలని ఆయన సూచించారు. ఉదయం 10 గంటలకు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు



పర్వతగిరి/మార్చి24(జర్నలిస్ట్ వార్త): ఆర్బీఎస్కే వర్ధన్నపేట టీం బి ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో పర్వతగిరి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా దృష్టిలోపం ఉన్న విద్యార్థలకు ఆర్బీఎస్కే ద్వారా సోమవారం ఉచితంగా కళ్ల జోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గణేష్ యాడాల, డాక్టర్ రజిత, ఫార్మసిస్ట్ స్వాతి, సమీనా ఏఎన్ఎం,ప్రిన్సిపాల్ , హెల్త్ సూపర్వైజర్ పుష్పాలత తదితరులు ఉన్నారు.

## లేబర్ కార్డు తీసుకోవడానికి

# నిర్లక్ష్యం ఎందుకు?

- ఎవ్వరు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన పనిలేదు
- మీ సేవ ద్వారా రుసుము చెల్లించి కార్డు పొందవచ్చు
- ప్రభుత్వ అవకాశాలు ఎందుకు ఉపయోగించుకోరు?
- ఎంతమంది కార్మికులు లేబర్ కార్డులు పొందారు?
- సంయుక్త కార్మిక కమిషనర్ వరంగల్ జోన్ రాజేంద్రప్రసాద్



వరంగల్ బ్యూరో/మార్చి 24(జర్నలిస్ట్ వార్త): లేబర్ కార్డు తీసుకోవడానికి కార్మికులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని సంయుక్త కార్మిక కమిషనర్ వరంగల్ జోన్ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ లేబర్ కార్డు తీసుకోవడం వల్ల కార్మికులకు ఉన్న ప్రయోజనాలపై అనేక ప్రచారాలు చేశామని తెలిపారు. 110 రూపాయలు వెచ్చించి కార్డు పొందిన వారందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ పాలసీ వర్తిస్తుందన్నన్నారు. కార్మికులు పనిచేస్తున్న క్రమంలో అనివార్య కారణాల వల్ల స్వల్ప, తీవ్రంగా గాయపడడం, లేదా ప్రాణాలే కోల్పోవడం వంటి పరిస్థితిలో తలెత్తినప్పుడు వారి కుటుంబానికి రక్షణ లేకుండా పోతుందని వారు గుర్తు చేశారు. లేబర్ కార్డు పొడడం అనేది అతిపెద్ద కష్టమేమీ కాదన్నారు. ఇంతకు మునుపు కార్యాలయాల వద్దకు కార్మికులు ప్రదక్షిణలు చేసిన పరిస్థితులు ప్రస్తుతం లేవన్నారు. ఎవరైనా లేబర్ కార్డు పొందాలని అనుకుంటే అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాలను సంప్రదించి కార్డు పొందవచ్చు అన్నారు. ఎవరికైనా ఏదైనా జరగాలని ఎవ్వరూ కోరుకోరూ దురదృష్టవశాత్తూ ప్రమాదం సంభవిస్తే ప్రాణాలు కోల్పోయిన, మరి ఏమి పని చేయలేనంతగా గాయపడిన 6 లక్షల రూపాయలు, సాధారణ మరణం సంభవించిన చివరకు లక్ష రూపాయలు లేబర్ కార్డు ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. అంతే కాకుండా అనేక లాభాలు ఉంటాయన్నారు. పనిచేస్తున్నవారు కేవలం పెద్దలే కావాల్సిన అవసరం లేదు. పని చేస్తున్న ఎవ్వరైనా 18 సం:రాల నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన ప్రతీ ఒక్కరికీ ఈ అవకాశం పొందవచ్చు అన్నారు. ఇప్పటికీ ఇంకా ఎంతోమంది కార్మికులు లేబర్ కార్డు పొందకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. దానివల్ల ఎవరికి నష్టం జరుగుతుందని ప్రశ్నించారు. అనివార్య కారణాలవల్ల ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి సమయంలో లేబర్ కార్డు ఉండడం వల్ల ఆ కుటుంబానికి ఆర్థికంగా మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఎవరు కార్డు పొందడం వల్ల ఉన్న లాభాలను వివరిస్తూ అనేకసార్లు అవగాహన కార్యక్రమాలను నిర్వహించినప్పటికీ, ఎందుకు ఆలస్యం చేస్తున్నారన్న విషయం ఆయనకు ఇంకా సందేహంగానే ఉందన్నారు. ఇంతకుముందు అధికారుల చుట్టూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా అందుబాటులోనే అవకాశం ఉన్నప్పుడు సద్వినియోగం చేసుకోవచ్చు కదా? అంటున్నారు. అనేక సంస్థలలో కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ప్రభుత్వం మనకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆలోచించడం మంచిదన్నారు. ఇప్పటికైనా అందుబాటులో ఉన్న మీ సేవల వద్దకు వెళ్లి అర్జెంటుగా లేబర్ కార్డు పొంది ఉండాలని కార్మికులకు ఆయన పిలుపునిచ్చారు.



సంయుక్త కమిషనర్
వరంగల్ జోన్ అధికారి రాజేంద్రప్రసాద్







# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రతిష్ట ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**పర్వతగిరి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనముగా నిర్మించిన వడ్లకొండ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ లక్ష్మణ, గణపతి, శివలింగ నందిశ్వర,నాగేంద్రస్వామి, నవగ్రహ, కీర్తిధ్వజ శిఖర కళాశ ప్రతిష్ట మహోత్సవం తేది. 02.04.2025 బుధవారం నుండి 04.04.2025 శుక్రవారం జరుగు ఆహ్వానం పత్రిక ను నూతనముగా నిర్మాణం చేపట్టిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ఆలయంలో ఆలయ నిర్మాణం కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానం పత్రికను ఆలయ ప్రతిష్ట పూజారి వేద పండితులు విడుదల చేసారు. ఆలయ దేవాలయం ప్రతిష్ట, పూజారి వేద పండితులు బాష్కరచారి ప్రతిష్ట కార్యక్రమములు తెలుపుతూ విశ్వావసు నామ సంవత్సర చైత్ర మాస శుద్ధ సప్తమి శుక్రవారం సరియగు తేది. 02.04.2025 బుధవారం రోజున ఉదయం. 09.00 గంటల నుండి మంగళవాయిద్యములచే శ్రీ మహా గణధిపతి పూజ, వైదిక పుణ్యహవచనము, షోడా శామాతృక పూజలు, పంచాంగవ్య ప్రశాన యాగశాల ప్రవేశం, ద్వారాతోరణ పూజ స్తంభపూజ, ఆకాండ స్థాపన,అంకురార్పణ, ప్రధాన కళస్థాపన, ఏకశితి పదవాస్తు భైరవ హెూగిని, క్షేత్రపాల నవగ్రహ సర్వతో భద్ర మండల అవగాహన ప్రతిష్ట మూర్తుల అవగాహన ప్రతుష్టయాగరంభం వాస్తు హెూమధులు మహనీవేదన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాద వితరణలు సాయంత్రం 5.00 గంటల నుండి పూజలు, జాలధి వాసము జరుపబడును.తేది. 03.04.2925 గురువారం రోజున ఉదయం 8.00 గంటల నుండి వేద పారాయణ ఉపనిషత్ పారాయణ, శ్రీ మహా గణపతి పూజ, వరుణ యనం, పంచామృతా, నవనీతది వాసములు, మూల మంత్రనుస్థాన వాహనం లు, ఉదయం.11.00 నుండి ప్రతిష్ట మూర్తుల ఊరేగింపు, గ్రామోత్సవంవైభవముగా జరుగుతుంది.,తేదీ. 04.04.2025 న ఉదయం 07.42 నిముషాలకు మృగశిర నక్షత్రయుక్త మేష లగ్న సుముహూర్తం న శ్రీ సీతారామచంద్ర స్వామి, పరివార దేవత యంత్ర విగ్రహ ప్రతిష్టపనలు చేయుటకు శుభం శ్రీ మాతదేవి ఉపసకులు కోటి డిపోస్తావప్రధాన ఆధ్వర్యులు చతుర్షతదిక ప్రతిష్ట చార్యులు శ్రీ శ్రీ శ్రీ రేవల్లి రాజు శర్మ కరకములచే యంత్ర స్థాపన జరుగునని ఆలయ ప్రతిష్ట పూజారి భాస్కరచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు ఆమడగాని రాజు యాదవ్ మాజీ సర్పంచ్, అత్తి రేవతి కుమార్ మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ వడ్లకొండలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రారంభ ఉత్సవాలలో ఆలయ నిర్మాణం నకు విరాళాలు ఇచ్చిన భక్తులు, గ్రామ ప్రజలు, మండల ప్రజలు అందరు పాలుగోని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమలో ఆలయ కమిటీ సభ్యులు బోయినపల్లి స్వామిరావు,చందసాని సమ్మయ్య, జుట్టుకొండ రమేష్, కరిమిళ్ల దేవేందర్ రావు, జుట్టుకొండ రాజు,తక్కళ్లపెల్లి సంపత్ రావు, దాడి లింగయ్య, కరిమిళ్ల దుర్గారావు, దాడి సాదనందం, దాడి మురళి, దాడి వినయ్, కోదాటి. కుమార్ రావు, అలుగునురి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు

### : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



హైదరాబాద్, **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.’ అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025

# ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇస్తే తప్పా?

## - మత రాజకీయాలు మానుకోవాలి



పర్వతగిరి/మార్చి24(జర్నలిస్ట్ వార్త):
విద్యా వ్యవస్థను పెంచాలి, గుళ్ళు కడితే బిచ్చగాళ్ళు అవుతారు, బడులు కడితే విద్యావంతులు అవుతారని గతంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బిజెపి నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని, ప్రస్తుతం ఇఫ్తార్
విందు ఇస్తే మత రాజకీయాలు చేస్తున్నారని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. ఇకనైనా బిజెపి పార్టీ హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని, మత రాజకీయాలు కుల రాజకీయాలు, కుళ్ళు రాజకీయాలు మానుకోవాలని అనిల్ రావు హితవు పలికారు. ప్రజల్లో విశ్వాసముంటే నాయకుడిగా గెలిపిస్తారు మతాన్ని కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని అన్నారు. ఒక ఉన్నతమైన స్థాయిలో ఐపీఎస్ అధికారిగా ఎంతోమందికి కులాలను మతాలను చూడకుండా న్యాయం చేసిన వ్యక్తి అని తెలిపారు. గిరిజన కులస్తులు తీజ్ పండుగలు చేసుకుంటే పాల్గొన్నారని, ముదిరాజులు పెద్దమ్మ గంగమ్మ పండుగలకు, గౌడ కులస్తులకు కాటమయ్య, క్రిస్మస్ పండుగ వస్తే ప్రతి ఒక్క చర్చికి, రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఇఫ్తార్ విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లాడడం కించపరచడం సరికాదని పేర్కొన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒక ఇఫ్తార్ విందు నైన ఏర్పాటు చేసిన సంఘటనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. భారతదేశం మతాలకు సాంప్రదాయాలకు సంస్కృతికి పుట్టిన ఇల్లు లాంటిదని భిన్నత్వంలో ఏకత్వంగా సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన మనం ఇంకా మతాలను కులాలను రెచ్చగొడుతూ కుటిల రాజకీయాలకు పాల్పడుతూ మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని అన్నారు. ఇక ఓటర్ల విషయానికొస్తే మతాలను కులాలను రెచ్చగొట్టే పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం పట్టం కట్టారని అది గుర్తుతెరిగి మాట్లాడాలని ఓట్ల కోసం ఓటు బ్యాంకు కోసం మతాల మధ్య చిచ్చు పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి కానీ స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు గాని లేదని అన్నారు. ఇక స్థానిక ఎలక్షన్ల విషయానికొస్తే ఓటర్లు చైతన్యవంతులని హిందూ ముస్లిం క్రిస్టియన్ అంతా ఒక్కటే అని నిరూపిస్తారని బిజెపి దాని షాడో పార్టీ బీఆర్ఎస్ ఎన్ని నాటకాలు ఆడినా ఎన్ని కుళ్ళు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నగార మోగించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ఇల్లు నిరుపయోగమేనా?





గణపురం/మార్చి24(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల పరిధిలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు నిరుపయోగంగా తయారయ్యాయి. పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చుతున్నామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ప్రజాధనాన్ని ఖర్చు పెట్టారు. ప్రస్తుతం ఆ నిర్మాణాలు పేద ప్రజలకు కాదు, జంతువులకు ఆవాసంగా తయారయ్యాయి. గత ప్రభుత్వ పాలనలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లులు పంపిణీ చేయకుండా వాటిని నిరుపయగంగా వదిలేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ ప్రతిపాదనలను నవరిస్తూ త్వరలోనే పనులు పూర్తిచేసి నివాసయోగ్యంగా తీర్చిదిద్ది, పేద ప్రజలకు అప్పగిస్తామని లబ్ధిదారుల్లో ఆశలు రేకెత్తించారు. కానీ నేటికీ సొంతింటి కల నెరవేరని పరిస్థితి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు సొంత ఇంటి కల నెరవేరుస్తామని చేసిన ప్రకటనలు ఇంకా నెరవేరలేదు. ప్రస్తుత ప్రభుత్వం ఇళ్ల పంపిణీ చేయకుండా, గత ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను పంపిణీ చేయకపోవడం ప్రభుత్వాలకు ప్రజలపై ఉన్న అభిప్రాయం అర్థమవుతుంది. కేవలం ఎన్నికల్లో గెలుపును ఉద్దేశించి ప్రజలను ఆకర్షించే విధంగా ప్రతిపాదనలు చేయడం. ఇచ్చిన మాటను వదిలేసి, ప్రజలకు సమాధానం చెప్పకుండా తనదైన శైలిలో వ్యవహరించిన గత ప్రభుత్వ పాలకులకు ఎలాంటి పరిస్థితి ఏర్పడిందో గమనించాలని ప్రస్తుత ప్రభుత్వానికి ప్రజలు సూచన చేస్తున్నారు. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా గణపురం మండల పరిధిలో నిరూపియోగంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చూసి ఆ ప్రాంతానికి చెందిన పేద ప్రజలు కంటతడి పెడుతున్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి పని లేక, బ్రతకడానికి బ్రతుకు తెరువు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. ప్రభుత్వాలేమో ఇష్టమైన సారంగా వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. నిరుపేద ప్రజలకు ప్రధానంగా అందించాల్సిన అత్యవసర సదుపాయాలు నివాసము ఉండడానికి ఇల్లు, నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యతతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తే చాలని కోరుకుంటున్నారు. సాధారణమైన సదుపాయాల్ని అందించడంలో ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# బెట్టింగ్ యాప్‌ల ఓనర్లకు ఉచ్చు

హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):**
బెట్టింగ్ యాప్స్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసు విచారణలో పోలీసులు రూటు మార్చినట్లు సమాచారం అందుతోంది. తాజాగా బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, బెట్టింగ్ యాప్ కంపెనీలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. వారిని ప్రధాన నిందితులుగా చేర్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా యజమానులను టార్గెట్ చేసి చర్యలు చేపట్టిన పోలీసులు మొత్తం 19 మంది యాప్ ఓనర్ల పైన కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మీ డాట్ కాం, ఎ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్ విన్, వి బుక్, తాజ్ 77, ధని బుక్ 365, వి వి బుక్, మామ 247, ఎస్ 365 జై 365, తెలుగు 365, జెట్ ఎక్స్, పరి మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్ర 365 యజమానుల పైన కేసులను నమోదు అయ్యాయి. ఇక ఇల్లీగల్ బెట్టింగుకు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలను పోలీసులు సేకరించారు. ఈ కేసులో వారిని కూడా నిందితులుగా చేర్చి మియాపూర్ కో ర్టు లో మెమో దాఖలు చేశారు. ఈ కేసులో యాప్‌ల యజమానుల ను కూడా విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. బెట్టింగ్ యా ప్స్ ప్రమోషన్ చేసిన వాళ్ళ స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న పోలీసులుఈ బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేసిన వారిని చార్జిషీట్లో సాక్షులుగా చే ర్చే అవకాశం ఉందని తెలు స్తోంది. ఏదేమైనా ఈ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇప్పుడు యాప్‌ల యజమానుల మెడకు గట్టిగానే ఉచ్చు బిగుస్తోంది. ఇకపై బెట్టిగ్ యాప్ కంపెనీలపైనే చర్యలుంటాయట. లింక్ డౌన్‌లోడ్ చేసుకోండి, ఆడండి.. లక్షలు గెలుచుకోం డి అం టూ బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన, విప రీతంగా ప్రచా రం క ల్పించి సెలబ్రిటీలు మాత్రం ఈ కేసుల్లో కేవలం సాక్షులేనట. బె ట్టింగ్ యాప్ కేసులో వాటిని ప్రమోట్ చేసిన ప్రముఖులం తా ఇక పై సాక్షులుగా




మారబోతున్నారట. అలా సాక్షులుగా మారితే అలా వచ్చి, ఇలా సాక్ష్యం చెప్పి వెళ్లిపోతారంతే. ఇక సీన్ అంతా బెట్టింగ్ యాప్ కంపెనీలపై నడుస్తుంది. చర్యలన్నీ వారిపైనే ఉండబోతున్నాయట. ఇప్పటికే, ఈ బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోషన్ చేసినటువంటి కేసులో మొత్తం 11 మంది పైన మొదట కేసులు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు వారికి నోటీసులు ఇచ్చి వారిని విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కేసులో పోలీసుల విచారణ ఆ తర్వాత మియాపూర్ పోలీస్ స్టేషన్లో కూడా విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నేహా శర్మతో సహా మొత్తం 25 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. 'ఇదే సమయంలో కొందరు నందమూరి బాలకృష్ణ ,ప్రభాస్ ,గోపీచంద్ తదితరులపైన కూడా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ చేసినట్టు ఫిర్యాదులు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే నోటీసులు ఇచ్చి సెలబ్రిటీలను పంజాగుట్ట పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా సోమవారం యాంకర్ శ్యామల విచారణకు హాజరయ్యారు. మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ మోసానికి పాల్పడిన వారిని పట్టుకునేందుకు పూర్తిగా సహకరిస్తామన్నారు. ఈ మాటల వెనుక పరమార్థం కూడా అదేనట. అయితే ఇలా బెట్టింగ్ కేసులో సెలబ్రిటీలను సాక్షులుగా మార్చడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కేసుపై కెఏపాల్ తన స్టైల్లో రియాక్ట య్యారు. 72 గంటల్లోపు ఆ సెలబ్రిటీలను అరెస్ట్ చేయకపోతే సుప్రీం కోర్టుకు సైతం వెళ్తానంటున్నారు. బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసి, 980 మంది ప్రాణాలు తీసి, ఇప్పుడు క్షమించండి అంటే కుదరదు. బెట్టింగ్ ప్రమోషన్‌లో సంపాదించిన కోట్ల రూపాయలు ప్రజలకు పంచాలని డిమాం డ్ చేస్తున్నారు. ఇలా మొత్తానికి సెలబ్రిటీల మెడకు చుట్టుకుందనుకున్న బెట్టింగ్ ప్రమోషన్ కేసులో ఏం జరిగిందో ఏమోకానీ ఫోకస్ ఇప్పుడు సంస్థలపైకి మళ్లింది.

# ముఖ్యనాథ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

## ఆలయ వ్యవస్థాపక ఛైర్మెన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర





ధర్మసాగర్/మార్చి 24(జర్నలిస్ట్ వార్త): ముఖ్య నాగ సామి ఆలయ అభివృద్ధికి నమస్తే అందరికి కృషి చేయాలని ఆలయ వ్యవస్థాపక ఛైర్మెన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర తెలిపారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామములోని శ్రీ ముఖ్యనాథస్వామి దేవాలయం అభివృద్ది ఉత్సవాల పై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశంలో పాల్గొని చర్చించే తీర్మానాలు చేసినట్లు తెలిపారు. మార్చి 30 ఉగాది రోజున తొలిసారిగా ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం, ముఖ్యనాథస్వామి వారితో పాటుగా శ్రీ బద్ది పోచమ్మ తల్లికి ఉగాది పచ్చడి బోనం సమర్పణ అదేవిధంగా ఆలయ పునః ప్రాణ ప్రతిష్ట తరువాత ముఖ్యనాథస్వామి దేవాలయంలో ఏప్రిల్ 06వ తేదీన మొట్ట మొదటి సారిగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవ వేడుకలు నిర్వహించాలని తీర్మానాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మీ రాజేందర్, మాజీ ఎంపీటీసీలు మేకల విజయ్ కుమార్, పెద్ది శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ అన్నం లక్ష్మీనారాయణ, , బోళ్ల శ్రీనివాస్, మేకల శ్రీకాంత్, బొనగాని రవి, మోడెం రవి, కోతి సాంబరాజు, కాశిరెడ్డి తిరుపతి రెడ్డి, వేములకొండ సారయ్య,గడ్డం రాజయ్య, ఎర్ర చేరాలు, మర్రిపల్లి వెంకన్న, రాజయ్య, కుమార్, గై రవి,గుంటి రవి, కందుకూరి రమేశ్, కుమార్, మల్లేష్, బోడ ఐలయ్య, వజ్ర వీరన్న, నరసింహా స్వామి, రాములు, కొమురయ్య, పేరం యాదగిరి, ల్యాగ రాజు, శ్రీనివాస్ తదిరులు పాల్గొన్నారు.

# పట్టపగలే లాయర్ హత్య

## నగరంలో వరుస హత్యలపై హడల్



హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.

# రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

## ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు



హైదరాబాద్ **మార్చి24(జర్నలిస్ట్ వార్త):** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

# అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

హైదరాబాద్, **మార్చి24(జర్నలిస్ట్ వార్త)::**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్శాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ అదిరే బోణీ

## అశుతోష్, విప్రజ్ మెరుపు ఇన్నింగ్స్

### లఖ్‌నవూపై ఉత్కంఠ విజయం
### పూరన్, మార్ష్ అర్ధ సెంచరీలు



ఢిల్లీ ముందు 210 పరుగుల లక్ష్యం.. తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు ఫట్.. ఓ దశలో స్కోరు 65/5. ఇంకేం.. లఖ్‌నవూ విజయం నల్లేరుపై నడకే అనుకున్నారంతా. కానీ మిడిలార్డర్ పట్టు వదల్లేదు. ఆశలు లేని స్థితిలో అరంగేట్ర బ్యాటర్ విప్రజ్ నిగమ్ అనూహ్య ఆటతీరుతో ఢిల్లీ అనూహ్యంగా పోటీలోకొచ్చింది. కీలక దశలో అతను నిష్క్రమించినా చివర్లో అశుతోష్ విధ్వంసానికి విశాఖ స్టేడియం హోరెత్తింది. దీంతో ఆఖరి ఓవర్‌లో మరో మూడు బంతులుండగానే మ్యాచ్‌కు ఢిల్లీ అద్భుతమైన ముగింపునిచ్చింది. అటు లఖ్‌నవూకు మాత్రం నిరాశే మిగిలింది.

విశాఖపట్నం: ఐపీఎల్-18లో ఢిల్లీ క్యాపిటల్స్ అదిరే బోణీ చేసింది. సోమవారం సాగర తీరాన అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై వికెట్ తేడాతో ఢిల్లీ నెగ్గింది. చివర్లో ఇరు జట్ల మధ్య విజయం దోబూచులాడినా అశుతోష్ శర్మ (31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 66 నాటౌట్) తుదికంటా నిలిచి ఢిల్లీని గట్టెక్కించాడు. అతడికి విప్రజ్ నిగమ్ (15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 39), స్టబ్స్ (22 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 34) సహకరించారు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 75), మిచెల్ మార్ష్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 72) తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నారు. స్టార్క్‌కు మూడు, కుల్దీపనకు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో ఢిల్లీ 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసి నెగ్గింది. శార్దూల్, సిద్దార్థ్, దిగ్వేష్, బిష్ణోయ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా అశుతోష్ నిలిచాడు. కాగా, ఐపీఎల్‌లో ఢిల్లీకిదే అత్యధిక ఛేదన కావడం విశేషం.

దంచేసిన 'మిడిల్': భారీ ఛేదనలో ఢిల్లీని ఓటమి అంచుల నుంచి మిడిలార్డర్ బ్యాటర్లు విజయతీరాలకు చేర్చారు. విప్రజ్, అశుతోష్ అదుర్స్ ఆటతీరుతో ఎల్ఎస్‌జీ బౌలర్లను ఆడేసుకున్నారు. అయితే తొలి ఓవర్‌లోనే ఓపెనర్ మెక్‌గుర్క్ (1), అభిషేక్ పోరెల్ (0)లను పేసర్ శార్దూల్ పెవిలియన్‌కు చేర్చాడు. తర్వాతి ఓవర్‌లోనే సమీర్ రిజ్వీ (4)ని స్పిన్నర్ సిద్దార్థ్ అవుట్ చేయడంతో 7 పరుగులకు ఢిల్లీ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో అక్షర్ (22), డుప్లెసి (29) నాలుగో వికెట్‌కు 43 పరుగులు జత చేశారు. స్వల్ప వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్‌కు చేరడంతో 65/5 స్కోరుతో ఢిల్లీ మరింత ఇబ్బందుల్లో పడింది. కానీ ఆ తర్వాత బ్యాటర్లు ఎదురుదాడికి దిగి లఖ్‌నవూకు ఓటమి భయాన్ని రుచి చూపించారు. ముందుగా స్టబ్స్ భారీ షాట్లతో చెలరేగి ఆరో వికెట్‌కు అశుతోష్‌తో కలిసి 48 పరుగులు జత చేశాడు. 13వ ఓవర్‌లో స్టబ్స్ రెండు సిక్సర్లు బాది వెంటనే అవుటయ్యాడు. అనంతరం అశుతోష్‌కు జత కలిసిన విప్రజ్ అనూహ్య రీతిలో చెలరేగాడు. ప్రతీ బంతిని బాదేస్తూ వేగంగా పరుగులు రాబట్టాడు. 14వ ఓవర్‌లో 4,4,6తో 17 రన్స్ అందించాడు. 16వ ఓవర్‌లో అశుతోష్ 6,4.. విప్రజ్ 4,4తో 20 రన్స్ వచ్చాయి. దీంతో ఒక్కసారిగా లఖ్‌నవూ శిబిరంలో ఆందోళన నెలకొంది. అయితే 4 ఓవర్లలో 42 పరుగులు కావాల్సి ఉన్న దశలో విప్రజ్ వెనుదిరగడంతో లఖ్‌నవూ పోటీలోకొచ్చింది. కానీ అశుతోష్ 18వ ఓవర్‌లో 6,4,6తో 17 రన్స్ అందించడంతో మళ్లీ సీన్ మారింది. 19వ ఓవర్‌లో కుల్దీప్ (5) రనౌటైనా అశుతోష్ 6,4తో 16 రన్స్ వచ్చాయి. ఇక ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన వేళ అశుతోష్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు.

ఆరంభం బాగున్నా..: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఆరంభంలో మెరుపు బ్యాటింగ్



కనబర్చగా.. డెత్ ఓవర్లలో తడబడింది. ఓపెనర్ మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్‌ల విధ్వంసానికి 250o స్కోరు ఖాయమనుకున్న చోట అతికష్టంగా 200 రన్స్ చేరగలిగింది. మూడో ఓవర్‌లోనే మార్ష్ 6,4,6,4తో పేసర్ స్టార్క్‌కు చుక్కలు చూపించాడు. మరో ఓపెనర్ మార్‌క్రమ్ (15) ఐదో ఓవర్‌లో వెనుదిరిగినా.. పవర్‌ప్లేలో జట్టు 64/1 స్కోరుతో నిలిచింది. అటు 21 బంతుల్లోనే మార్ష్ హాఫ్ సెంచరీ పూర్తయ్యింది. ఇక వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన పూరన్ సైతం ఎదురుదాడికి దిగి ఏడో ఓవర్‌లో మూడు సిక్సర్లతో చెలరేగాడు. అయితే అతడి సులువైన క్యాచ్‌ను రిజ్వీ వదిలేశాడు. ఈ ఓవర్‌లో 25 పరుగులు రావడం విశేషం. ఈ ఇద్దరి దూకుడుతో లఖ్‌నవూ జట్టు పదో ఓవర్‌లోనే 108 రన్స్ సాధించింది. అయితే 12వ ఓవర్‌లో మార్ష్ క్యాచ్‌ను లాంగాన్‌లో స్టబ్స్ పట్టేయడంతో రెండో వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు పూరన్ మాత్రం తర్వాతి ఓవర్‌లోనే వరుసగా 6,6,6,6,4తో ఏకంగా 28 పరుగులు రాబట్టాడు. అలాగే 24 బంతుల్లోనే అతడి హాఫ్ సెంచరీ పూర్తయ్యింది. అయితే పంత్ లఖ్‌నవూ అరంగేట్రం డకౌట్‌తో ముగిసింది. లీగ్‌లోనే అత్యంత ఖరీదైన ఈ ఆటగాడిని 14వ ఓవర్‌లో కుల్దీప్ దెబ్బతీశాడు. ఆ వెంటనే ప్రమాదకర పూరన్‌ను స్టార్క్ బౌల్డ్ చేయడంతో లఖ్‌నవూ బ్యాటింగ్ లయ తప్పింది. చివరి ఐదు ఓవర్లలో 39 పరుగులే చేసి నాలుగు వికెట్లు కోల్పోయింది. ఇందులో ఆఖరి ఓవర్‌లోనే మిల్లర్ (27 నాటౌట్) రెండు సిక్సర్లతో 15 రన్స్ ఉండడం గమనార్హం.

# ఖలీల్‌పై టాంపరింగ్ ఆరోపణలు

### సోషల్ మీడియాలో వీడియో హల్చల్



2025 ఐపీఎల్‌లో బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. చెపాక్ వేదికగా ఆదివారం ముంబయితో జరిగిన మ్యాచ్‌లో చెన్నై బౌలర్ ఖలీల్ అహ్మద్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ఖలీల్ అహ్మద్ తన జేబులో నుంచి ఏదో తీసి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రుతురాజ్- ఖలీల్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని క్రికెట్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఈ బాల్ ట్యాంపరింగ్ అంశం సోషల్ మీడియాను కుదిపేస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని, అందుకే ఆ జట్టును బ్యాన్ చేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫిక్సర్లను ఐపీఎల్ నుంచి శాశ్వతంగా నిషేధించాలని పోస్టులు పెడుతున్నారు. ఈ వీడియో పెద్ద చర్చకు దారి తీసింది. అసలు వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏంటా అని చర్చించుకుంటున్నారు. అయితే ఖలీల్ తన జేబులోంచి చిన్న అట్ట ముక్కలాంటిది రుతురాజ్‌కు ఇచ్చి ఉంటాడని ఆరోపిస్తున్నారు. అలా అట్టముక్కతో బంతిపై రుద్దితే స్వింగ్ చేసే బౌలర్లకు ఆ బంతి బాగా సహకరిస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఈ వీడియో మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. దీంతో ఈ బాల్ ట్యాంపరింగ్ అంశంపై బీసీసీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.
..

# మ్యాచ్ మధ్యలో తమిమ్ ఇక్బాల్‌కు గుండెపోటు

### హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు





బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్‌లో అతడు రెండుసార్లు గుండెపోటుకు గురయ్యాడు. దీంతో తమిమ్‌ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి సీరియస్‌గానే ఉందట. అతడికి వెంటిలేటర్‌పై ట్రీట్‌మెంట్ అందిస్తున్నట్లు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఫిజీషియన్ దేబాశీష్ చౌధురి వెల్లడించారు. ఢాకా ప్రీమియర్ లీగ్‌లో భాగంగా సోమవారం మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్-షినెపుకర్ క్రికెట్ క్లబ్ జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. ఈ లీగ్‌లో తమిమ్ మహమ్మగన్ క్లబ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఈ క్రమంలో తమీమ్ టాస్ కోసం మైదానంలోకి వచ్చాడు. మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, అతడికి సడెన్‌గా ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి పరీక్షించగా స్వల్ప గుండెపోటుగా గుర్తించారు. గుండెపోటు అని తేలడం వల్ల తమిమ్‌ను ఢాకా తరలించేందుకు హెలికాప్టర్ ఏర్పాటుచేశారు. కానీ, హెలిప్యాడ్‌కు వెళ్తుండగా మరోసారి హార్ట్ ఎటాక్‌కు గురయ్యాడు. దీంతో తిరిగి అదే ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారని దేబాశీష్ వెల్లడించారు. అటు తమిమ్ ఆరోగ్యంపై అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

# కెనరాబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్‌కె మజుందార్



బెంగళూరు : కెనరాబ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్‌కె మజుందార్ (56) సోమవారం బాధ్యతలు చేపట్టారు. మజుందార్ చార్టెర్డ్ అకౌంటెంట్, కాస్ట్ అకౌంటెంట్స్ విభాగంలో ప్రత్యేక అర్హతలు కలిగి ఉన్నారు. బ్యాంకింగ్ రంగంలోనూ సుదీర్ఘకాలం సేవలందించారు. 2000 నుంచి కెనరాబ్యాంకుతో సంబంధాలు కలిగి ఉన్నారు. సుదీర్ఘమైన కెరీర్‌లో వివిధ హోదాలలో ఆయన సేవలందించారు. ఆయన నాయకత్వంలో కెనరాబ్యాంకు మరిన్ని రంగాలలో రాణించనుందని బ్యాంకు ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఒకే రీఛార్జ్‌తో ముగ్గురికి ఉపయోగం..

# సరికొత్త ప్లాన్ ప్రవేశపెట్టిన బీఎస్ఎన్ఎల్

భారత టెలికాం రంగంలో ఆయా కంపెనీల మధ్య పోటీ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలో ప్రధానంగా ప్రభుత్వ సంస్థ %దీూచీూ% వినియోగదారులను ఆకట్టుకునేందుకు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా, బీఎస్ఎన్ఎల్ కొత్త ఫ్యామిలీ ప్లాన్‌ను అనౌన్స్ చేసింది. దీని స్పెషల్ ఏంటంటే ఒకే రీఛార్జ్‌తో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఈ ప్లాన్ అన్ని పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం అమల్లో ఉంటుందని కంపెనీ తెలిపింది. దీంతో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.999 ఫ్యామిలీ ప్లాన్, వినియోగదారుల ఆదరణను క్రమంగా పెంచుకుంటోంది. ఈ ప్లాన్ ద్వారా ఒక వ్యక్తి రీఛార్జ్ చేసుకుంటే, మరో ఇద్దరు కూడా దీని సేవలను పొందవచ్చు. ఈ విధంగా, ముగ్గురు కుటుంబ సభ్యులు ఒకే ధరకు సేవలను వినియోగించుకోవచ్చు. ప్రత్యేకంగా ఈ ప్లాన్ ద్వారా వ్యక్తిగత ప్లాన్‌ల అవసరాన్ని తొలగించి, కుటుంబంలో ఉన్న వారందరికీ సమానమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది.



బీఎస్ఎన్ఎల్ ఫ్యామిలీ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే, ఇది మూడు వేర్వేరు కనెక్షన్‌లను ఒకే రీఛార్జ్‌తో అనుసంధానం చేసుకోవచ్చు. దీంతో, వేర్వేరు వ్యక్తుల కోసం ప్రత్యేక రీఛార్జ్‌లు చేయాల్సిన అవసరం కూడా ఉండదు. ఒకే ప్లాన్‌లో ముగ్గురు కుటుంబ సభ్యులు సేవలను పొందవచ్చు. ఆ క్రమంలో ప్రతి యూజర్‌కు సొంతంగా 75%+దీ% డేటా, రోజు 100 ఉచిత %హూమీ%లు, అపరిమిత ఉచిత కాలింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. రూ.999 ఫ్యామిలీ ప్లాన్‌లో భాగంగా ప్రతి వినియోగదారునికి 75%+దీ% డేటా కేటాయించబడుతుంది. అంటే ఇది మొత్తం ముగ్గురికి కలిపి 300%+దీ% డేటా లభిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులు ఒకేసారి వాడటానికి, అలాగే, ప్రతి యూజర్‌కు రోజుకు 100 ఉచిత %హూమీ%లు లభిస్తాయి.

ఈ ప్లాన్ మరో ముఖ్యమైన ప్రయోజనం ఏంటంటే అపరిమిత ఉచిత కాలింగ్. ఇది ప్రాథమిక వినియోగదారుకు మాత్రమే కాకుండా, కనెక్ట్ చేయబడిన ఇతర నంబర్లకు కూడా అపరిమిత ఉచిత కాలింగ్ సేవలను అందిస్తుంది. ప్రత్యేకంగా బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఏ రకమైన ఫోన్ బిల్లు లేకుండా కాలింగ్ చేసుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. ఇది ప్రధానంగా టెలికాం ఖర్చులను తగ్గించుకోవాలనుకునే కుటుంబాలకు మంచి ఎంపికగా ఉంటుంది.

# క్రికెటర్ పై హర్భజన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు

### ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్





ఐపీఎల్ 2025లో కొత్త వివాదం తలెత్తింది. సీఎస్కే - ముంబయి మ్యాచులో కామెంటేటర్ గా వ్యవహరించిన టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారీ తీశాయి. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని క్రికెట్ అభిమానులు ఆరోపిస్తూ.. అతడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అతడిని కామెంటేటరీ ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఆటకు దూరంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్ తాజా సీజన్ లో అడుగుపెట్టాడు. అయితే ఈ రాజస్థాన్ బౌలర్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు విలవిలలాడాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన అతడు.. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత 12, 22,23.. ఇలా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా 76 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు. దీంతో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ పై విమర్శలు వచ్చాయి.అయితే ఇదే సమయంలో జోఫ్రా అర్చర్ బౌలింగ్ ను ఉద్దేశిస్తూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు. మ్యాచ్ సమయంలో ఆర్చర్‌ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చాడు. లండన్‌లో కాలీ (బ్లాక్ కలర్) ట్యాక్సీల మీటర్లలాగా.. ఆర్చర్ మీటర్ కూడా ఈ రోజు పెరిగిపోతోంది అని కాస్త ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఈ కామెంట్స్ వివాదాస్పదంగా మారింది. ఇది విన్న క్రికెట్ అభిమానులు.. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని అంటున్నారు. చూడాలి మరి ఈ ఆరోపణలపై హర్భజన్ సింగ్ ఎలా స్పందిస్తాడో..

# వీటీ15పై వరుణ్‌తేజ్ ఆశలు

## హార్రర్, కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో మూవీ



టాలీవుడ్ యాక్టర్ వరుణ్ తేజ్ నటిస్తోన్న తాజా చిత్రం వీటీ15. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొరియన్ కనకరాజు (వీటీ15 వర్కింగ్ టైటిల్) ఫస్ట్ లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇండో-కొరియన్ హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఈ మూవీ సోమవారం పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా మొదలైంది. మేర్లపాక గాంధీ, క్రిష్, హీరోయిన్ రితికానాయక్ ఇతర టీం మెంబర్స్ సమక్షంలో ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని టాప్ ప్రొడక్షన్ హౌస్ యూవీ క్రియేషన్స్ ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోంది. మేర్లపాక గాంధీ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి సినిమాలతో టాలీవుడ్‌లో డైరెక్టర్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈ డైరెక్టర్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. కాగా వీటీ 15 ఫస్ట్ లుక్‌లో డ్రాగన్ డిజైన్ ఉన్న జాడిపై కోడ్ లాంగ్వేజ్‌తో ఉన్న క్లాత్ మంటలు అంటుకొని అనుమానాస్పదంగా కనిపిస్తుండగా.. సస్పెన్స్, కామెడీ ఎలిమెంట్స్‌తో కూడిన కథతో సినిమా ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఇక వేట హాస్యాస్పదంగా మారితే అంటూ పోస్టర్‌లో రాసిన క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తుంది. వరుణ్ తేజ్ చివరగా మట్కా సినిమాలో నటించగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఎఫ్ 3 తర్వాత సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ మేర్లపాక సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నాడు.



# కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్

బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్‌ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్యా", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది. ప్రస్తుతం బాంధవి శ్రీధర్ తెలుగు చిత్ర పరిశ్రమలో మరిన్ని మంచి అవకాశాల కోసం చూస్తోంది. అలాగే సోషల్ మీడియాలో ఈ చిన్నది షేర్ చేసే ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. తన గ్లామరస్ లుక్స్ తో నెటిజన్స్ ను కట్టిపడేస్తుంది బాంధవి. తాజాగా ఈ చిన్నది కొన్ని అందమైన ఫోటోలు షేర్ చేస్తుంది. బోల్డ్ అండ్ బ్యూటీ ఫుల్ ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలకు కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. త్వరలోనే ఈ బ్యూటీ ఆకట్టుకునే సినిమాతో వస్తుందని ఆమె అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ఉగ్రవాద కదలికలపై తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రజనీకాంత్



సముద్రతీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూపర్ స్టార్ రజనీకాంత్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొత్త వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా దేశంలోకి చొరబడే అవకాశం ఉందని.. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. మన దేశ కీర్తిని దెబ్బతీసేందుకు ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా చొరబడి విధ్వంసం సృష్టిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 26/11 ముంబై ఉగ్రదాడి ఘటనను రజనీకాంత్ ఉదహరించారు. ఈ దాడి ఘటనలో సుమారు 175 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. అందువల్ల సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 100 మంది సీఐఎస్ఎఫ్ జవాన్లు పశ్చిమ బెంగాల్ నుంచి కన్యాకుమారి వరకు దాదాపు 7 వేల కిలోమీటర్ల సైకిల్ ప్రచార యాత్ర చేపట్టనున్నారని తెలిపారు. వారు మీ ప్రాంతాలకు వచ్చేటప్పుడు స్వాగతించాలని సూచించారు. కుదిరితే వారితో కొంచెం దూరం వెళ్లి వారికి సహకరించాలని కోరారు

# ఎన్టీఆర్ కొత్త లుక్

జపాన్ లో తెలుగు చిత్రాలకు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ఆర్ఆర్ఆర్ చిత్రంతో ఎన్టీఆర్ జపాన్ లో విశేషమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్నాడు. ఆయన నటించిన దేవర చిత్రం ఇప్పుడు జపాన్ లో విడుదల కానుంది. దేవర జపాన్ లో రిలీజవుతున్న నేపథ్యంతో, ప్రమోషన్స్ కోసం ఎన్టీఆర్ ప్రస్తుతం అక్కడే ఉన్నాడు. ప్రస్తుతం అక్కడ దేవర-ఎన్టీఆర్ మేనియా నెలకొంది. ఈ క్రమంలో, ఎన్టీఆర్ కు సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. స్లిమ్ లుక్ తో తారక్ కొత్తగా కనిపిస్తుండడాన్ని ఈ ఫోటోల్లో చూడొచ్చు. మరో విషయం ఏమిటంటే... ఎన్టీఆర్ కు జపాన్ లో అభిమాన సంఘం కూడా ఉంది. దేవర రిలీజ్ నేపథ్యంలో, టోక్యో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యోషి స్పందించారు. ఎన్టీఆర్ నటనను తాము ఎంతగానో ఇష్టపడతామని వెల్లడించారు. ఆయన సినిమాలు ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంటాయని తెలిపారు. దేవర చిత్రం చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని యోషి చెప్పారు.

ఇక, జపాన్ లో ఎన్టీఆర్ హవా చూసి దేవర చిత్రబృందం ఆనందంతో పొంగిపోతోంది. దేవర చిత్రం జపాన్ ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు, ఎమోషనల్ డ్రామా జపాన్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని యూనిట్ సభ్యులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఆమె కూతురితో నటించటానికి కూడా సందేహించను : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సికందర్. ఈ సినిమాకు మురుగదాస్ దర్శకత్వం వహించారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ మూవీ మార్చి 30న ఈద్ పండుగ కానుకగా థియేటర్లలోకి రానుంది. అయితే, ఈ సినిమాలో రష్మిక, సల్మాన్ మధ్య ఏజ్ గ్యాప్‌పై నెట్టింట తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఏజ్ గ్యాప్ వివాదంపై సల్మాన్ స్పందించారు. ఈ మేరకు విమర్శకులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'నాకు, హీరోయిన్ రష్మికకు మధ్య దాదాపు 31 ఏళ్ల వయసు తేడా ఉందని కొందరు అంటున్నారు. ఏజ్ గ్యాప్ విషయంలో రష్మికకు ఎలాంటి ప్రాబ్లమ్ లేదు. ఆమె తండ్రికి కూడా సమస్య లేదు. వాళ్లకే లేని సమస్య మీకు ఎందుకు..? రష్మికకు పెళ్లయ్యాక ఆమె కూతురితో కూడా నటిస్తా. వాళ్లకు లేని ప్రాబ్లమ్స్ మీకెందుకు..?' అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం సల్మాన్ రియాక్షన్ నెట్టింట వైరల్ అవుతోంది. బాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో సికందర్ ఒకటి. కోలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్, సల్మాన్ ఖాన్ కాంబో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాను నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సత్యరాజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.



# ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' టీజర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యంగ్ హీరో సుహాస్ 'ఓ భామా అయ్యో రామ' తో మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో ప్రతి ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో నిండిపోయింది. ఇక ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ హీరోయిగా నటిస్తోంది. ఈ సినిమాకు రామ్ గోధల దర్శకత్వం వహిస్తుండగా... వీ ఆర్ట్స్ పతాకంపై హరీశ్ నల్ల నిర్మిస్తున్నారు. మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ బాణీలు అందిస్తున్నారు. అనితా హాసనందిని, అలీ, బబ్లూ పృథ్వీ రాజ్, రవీందర్ విజయ్, మొయిన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ వేసవిలో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

